వివరాలు 2లో..



# బిజెపి నియోజకవర్గ కార్యకర్తల విస్తృత సమావేశం










**ప్రధానమంత్రి నరేంద్ర మోడీని గద్దెదించడానికి జట్టు కట్టిన ఇండియా కూటమి**

**చింపిన విస్తర్ల ఆకుల మారిందని దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు వకీల్ సాబ్ ఫైర్**

**రంగంలోకి వకీల్ సాబ్ దిగాడు అంటే ఇండియాకుటమికి శిక్ష ఖరారు అయినట్లే**

**బిజెపి దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందరావు కు శాలువాతో సన్మానం వర్గంటి రామ్మోహన్ గౌడ్**

జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పార్లమెంట్ క న్వీనర్ వర్గంటి రామ్మోహన్ గౌడ్ అధ్యక్షతన బిజెపి పార్లమెంట్ స్థాయి కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర నాయకులు ఈటల రాజేందర్, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు హాజరయ్యారు పార్లమెంట్ నియోజకవర్గం నుండి హాజరైన బూత్ స్థాయి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడి భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పారని వారు అన్నారు, 500 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న అయోధ్య రామచంద్రస్వామి దేవాలయంలో బాలరాముడి ప్రతిష్ట చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి దక్కుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.. గతంలో రుణమాఫీ ఎలా చేస్తారు అని ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నేడు రెండు లక్షల రుణమాఫీ చేస్తామంటూ ప్రకటించడంపై ఈటల రాజేందర్ ఎద్దేవా చేశారు.. ఇచ్చిన హామీలు నెరవేర్చడం కాంగ్రెస్ పార్టీ వల్ల సాధ్యం కాదని తెలిపారు.. గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టినప్పటికీ ప్రజలు వారిని ఓడించారని ఈటల రాజేందర్ అన్నారు.. ప్రజల సొత్తుకు ప్రభుత్వాలు కాపలాగా ఉండాలని నేను అన్న కేసీఆర్ ను ప్రజలు బొంద పెట్టారని ఆయన తెలిపారు రాష్ట్రంలో దేశంలో సంపదకు ఓనర్లు ప్రజలు మాత్రమేనని దేశ సంపదను కాపలాదారులుగా మాత్రమే ప్రభుత్వాలు కాపాడాలని అన్నారు. ప్రశ్నించేవారు ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని కానీ గత ప్రభుత్వంలో ప్రతిపక్షాలను నిషేధించారని అని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుడిలా పనిచేసి అత్యధిక మెజార్టీతో మెదక్ పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకోవాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వర్గంటి రామ్మోహన్ గౌడ్, మురళీధర్ యదవ్, పంజా విజయ్ కుమార్, నత్తి మల్లేష్ ముదిరాజ్, చంద్రశేఖర్ ముదిరాజ్, సంఖ్య యాదగిరి, జిల్లా అధ్యక్షులు ఉపాధ్యక్షులు, శక్తి కేంద్రాలు ఇన్చార్జిలు, బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న శంకరంపేట మండలం మాల మహానాడు అధ్యక్షులుగా గడ్డం గోపాల్

మెదక్ జిల్లా, మాల మహానాడు ఆఫ్ ఇండియా వేదికలో భాగంగా జిల్లా అధ్యక్షులు నంది సురేష్ గారి ఆధ్వర్యంలో చిన్న శంకరంపేట్ మండల్ ,అధ్యక్షుడిగా గడ్డం గోపాల్ ని జంగరాయ్ గ్రామం, ఎన్నుకోవడం జరిగింది, ఇందులో జిల్లా ఉపాధ్యక్షులు బ్యాగారి స్వామి, కొంతలాపల్లి ధనరాజ్, ఆడపడుచు నాగరాజు, మల్ల రమేష్, వెల్దుర్తి మండల్ అధ్యక్షుడు గోగుల రమేష్, దరిపల్లి గ్రామ అధ్యక్షులు చింతకుంట ప్రవీణ్, మాదరం ఉదయ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

# మార్చి 17లోపు హామీలు నెరవేర్చకపోతే.. కాంగ్రెస్ పార్టీని బొందపెడతాం : కేటీఆర్

మార్చి 17 వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే కాంగ్రెస్ పార్టీని బొందపెడతామని స్పష్టం చేశారు. ఆదివారం నిర్వహించిన మల్కాజ్‌గిరి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ 420 హామీలతో మోసం చేసి అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వంద రోజులు ఓపిక పడతామని.. మార్చి 17 వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే కాంగ్రెస్ పార్టీని బొందపెడతామని స్పష్టం చేశారు. ఆదివారం నిర్వహించిన మల్కాజ్‌గిరి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రజలు బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చారని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి పట్టం కట్టారని తెలిపారు.

జిల్లాల్లో ఉండే ప్రజలను 420 హామీలతో మోసం చేసి కాంగ్రెస్ నేతలు గద్దెనెక్కారు అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 60 రోజులయ్యిందని.. అప్పుడే కరెంట్ కోతలు స్టార్ట్ అయ్యాయని విమర్శించారు. రైతులకు రైతు బంధు పడలేదని.. ఫ్రీ బస్ వల్ల ఆడబిడ్డలు కొట్టుకునే పరిస్థితి వచ్చిందని.. ఆరున్నర లక్షల ఆటో డ్రైవర్లు ఆగమైనరని అన్నారు. నోటికొచ్చిన మాటలు అమలుకాని హామీలు చెప్పి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ అన్నారు ఇంకా చేయలేదని మండిపడ్డారు. కోటి 57 లక్షల మహిళలు మహాలక్ష్మి పథకం ఎప్పుడు వస్తుందని చూస్తున్నారని.. తాము కూడా 100 రోజులు ఓపిక పడతామని డెడ్‌లైన్ చెప్పారు. మార్చి 17 వరకు హామీలను నెరవేర్చకపోతే కాంగ్రెస్ పార్టీని బొందపెడుతామని స్పష్టం చేశారు. తిట్ల పురాణం బంద్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి పిలుపునిచ్చారు.100 రోజుల తర్వాత కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల్లోకి వెళ్లలేరని.. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రజలు తిరగబడుతారని తెలిపారు.

# బిజెపి నియోజకవర్గ కార్యకర్తల విస్తృత సమావేశం

**అరగంట ముందే ఇంటిబాట పడుతున్న వైనం**

**ముందుకుసాగని తొలిమెట్టు**

**పట్టించుకోని విద్యాశాఖ అధికారులు**

**జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి.**

తరగతి గది నాలుగు గోడల మధ్య దేశ భవిష్యత్ ను తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులు దారి తప్పుతున్నారు.సమాజంలో ఆదర్శంగా ఉంటూ విద్యార్థులకు అక్షరాలు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు వక్రమార్గంలో పయనిస్తున్నారు.విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోకుండా ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నారు.ఖమ్మం రూరల్ మండలంలోని కస్నాతండా ప్రాథమికోన్నత పాఠశాల,వాల్యాతండా, మంగళ గూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకుండా అరగంట ఆలస్యంగా,ముందుగా విధులకు హాజరవుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. విద్యాశాఖ నిర్ణయించిన సమయాసారిణి పాటించకుండా ఉదయం 9బీ30 గంటల తర్వాత విధులకు రావడం సాయంత్రం 3:45 గంటలకే పాఠశాలలకు తాళం వేసి ముందుగానే ఎంచక్కా ఇంటి బాట పడుతున్నారు.

ముందుకు సాగని తొలిమెట్టు కస్నాతండా ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బబ్బూరి వెంకటేశ్వరావు,జగన్నాథం అనే ఇద్దరు పంతుళ్లు శనివారం రోజున నాలుగు కాకముందే పాఠశాలకు తాళం వేసి ఇంటి దారి ప్రయాణం మొదలు పెట్టారు.విధుల్లో వీరి నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల సంఖ్య తగ్గిందని,తొలిమెట్టు కార్యక్రమం నీరుగారిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.వాల్యా తండా ప్రాథమిక పాఠశాలలో ఎన్.నాగేశ్వరావు,కే.హైమావతి అనే ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తుండగా శనివారం ఒక్క మహిళ ఉపాధ్యాయురాలు మాత్రమే హాజరయ్యారు.కనీస సమయపాలన కూడా పాటించకుండా సొంత పెత్తనం చెలాయిస్తూ ఒకరికొకరు పరస్పర అంగీకారంతో విధులకు హాజరవుతున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి.విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేలా బోధన చేయడంలో విఫలమయ్యారని తల్లితండ్రులు విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థి,గిరిజన సంఘాల నాయకులు కోరుతున్నారు.






# ఆస్తుల రికవరీ కి ఆదేశం,

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా వెల్లడి

పైడి శ్రీధర్ గుప్త ,తండ్రి లక్ష్మి పతి నర్సాపూర్ , వారి 2001-2022 ,2022-2023 సం:నికి ఖరీఫ్ , రభి సీజన్ లో కస్ట%శీ% మిల్డ్ రైస్(%జవీ=%) డెలివరీ కి సంబందించి రూ: 57,17,73,760 ( యాభై ఎడు కోట్ల పదిహేడు లక్షల డెబ్బయి మూడు వేల ఏడు వందల అరవై రూపాయలు) గడువు ముగిసినప్పటికీ చెల్లించక పోవడం వలన వారికి సంబంధించిన వ్యవసాయేతర ఆస్తులు , సీత రామాంజనేయ రైస్ మిల్ వరిగంతం న%శీ%దు ఉన్న ఆస్తులు తెలంగాణ రెవెన్యూ రికవరీ చట్టం 1864 (%==% ఆక్ట్) కింద జప్తు చేయుటకు నోటీస్ లు జారిచేశామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# తెలుగులో పదాల కొరతా?

తెలుగు భాషాభిమానం లేని తెలుగు వాడు తెలుగోడు కాదు. మాతృ భాషాభిమానం అంటే ఇతర భాషలను, ముఖ్యంగా జాతీయ భాష హిందీపై గానీ, ఇంగ్లిష్‌పై గానీ ద్వేషం కాదు. ఇంగ్లిష్ విశ్వ విజ్ఞానానికి కిటికీ. దాన్ని మూస్తే

మనమే చీకట్లో మగ్గుతాం. భాషాభిమానం దురభిమానంగా ముదరకూడదు. అందువల్ల, ఇంగ్లిష్ బోధనా పాఠశాలలను, రెండో భాషగా హిందీని వ్యతిరేకించకుండానే తెలుగును బతికించుకోవచ్చు. అమ్మ భాష కమ్మదనాన్ని కాపాడుకోవచ్చు. పిజ్జాలు, బర్గర్లు, బిర్యానీలూ ఎన్ని తిన్నా అమ్మ చేతి వంటకు సరిరావు కదా!

మనం ప్రతిరోజూ ఇంట్లో, బయట మాట్లాడే దానిలో ఎంత తెలుగు ఉందో ఆలోచిస్తే తెలుగుకు పట్టిన తెగులు తెలుస్తుంది. మనం మాట్లాడే ప్రతి వాక్యంలో సగానికి పైగా ఇంగ్లిష్ పదాలు మనకు తెలియకుండానే అలవోకగా దొర్లుతాయి. రైలు, రోడ్డు (%=ఖీు౧%), సెల్‌ఫోన్ మొదలైన పదాలకు సరైన ప్రత్యామ్నాయ పదాలు (మారు పదాలు) లేవని నేను కూడా అనుకునేవాడిని. కానీ, దక్షిణకొరియా టీవీ సీరియళ్లు కొన్ని చూశాక మాతృభాషను ఇతర భాషా పదాలతో సంకరం చేయనవసరం లేకుండానే సుసంపన్నం చేసుకోవచ్చని తెలిసింది. వాళ్ల సీరియళ్లలో ఒక్క ఇంగ్లిషు పదం పొరపాటున కూడా దొర్లడం నేను వినలేదు. ఫోన్‌లో కనీసం 'హలో' అనే పలకరింపు వారిలో లేదు. కొరియా భాషలో ఏదో అంటారు. బహుశా ఇంతటి భాషాభిమానం మన తమిళ తంబీలకు ఉన్నదేమో నాకు తెలియదు.

తెలుగు భాషకు ఈ దుస్థితి రావడానికి ప్రధాన కారణం మన పత్రికా రచయితలు, సినిమా రచయితలు, సీరియళ్ల రచయితలు, నవలా రచయితలు, కవులు తమ శక్తివంచన లేకుండా తెలుగు భాష అధోగతికి రెండువిధాలా కృషిచేశారు. మొదటిది.. విచ్చలవిడిగా ఇంగ్లిష్ పదాలను యథాతథంగా దిగుమతి చేశారు. బహుశా, ఇది చలం నుంచి ప్రారంభమైనది. ఇంగ్లిష్ పదాలను వాడటం శైలిగా (%హ్ఎశ్రీవ%) మారింది. రెండోది%శౌ% ఇతర భాషా పదాలను, ముఖ్యంగా సాంకేతిక (%uవషృఅఱఝశ్రీ%), శాస్త్రీయ (%హెఱవత్ఱటఱఛ%) పదాలను తెలుగులోకి అనువదించకుండా వీరు సంస్కృతంలోకి అనువదించారు.

# దక్షిణ కరోలినా డెమోక్రటిక్ ప్రైమరీ ఎన్నికల్లో బైడెన్ ఘన విజయం

అగ్రరాజ్యం అమెరికాలో ఈ సంవత్సరం అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికార డెమొక్రటిక్ పార్టీ, ప్రతిపక్ష రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వాల కోసం ప్రైమరీ ఎన్నికలు జరుగుతున్నాయి. సౌత్ కరోలినా డెమొక్రటిక్ ప్రైమరీ ఎన్నికల్లో అధ్యక్షుడు జో బైడెన్ ఘన విజయం సాధించారు. బైడెన్‌కు ఇద్దరు అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చినప్పటికీ చివరికి ఆయనే గెలిచారు.దాదాపు 55 మంది డెలిగేట్‌లు ఈ పోటీలో ఉన్నప్పటికీ తొలి నుంచి బైడెన్‌దే విజయమని అంతా భావించారు. అంతా అనుకున్నట్టుగానే బైడెన్ విజయాన్ని అందుకున్నారు. ఈ పోటీలో మారియన్ విలియమ్సన్, డీన్ ఫిలిప్స్‌లు బైడెన్‌కు గట్టి పోటీ ఇచ్చారు. సౌత్ కరోలినా ప్రైమరీలో విజయం సాధించిన సమయంలో బైడెన్ లాస్ ఏంజెల్స్‌లో నిధుల సేకరణ కార్యక్రమంలో ఉన్నారు. సౌత్ కరోలినాలో విజయంపై బైడెన్ స్పందిస్తూ.. 'ఎన్నికల ప్రచారానికి సౌత్ కరోలినా ఓటర్లు కొత్త జోష్ తీసుకొచ్చారు. 2020 అధ్యక్ష ఎన్నికల్లోనూ ఓటర్లు మాకు పూర్తి మద్దతు తెలిపారు. ఇప్పుడు కూడా సౌత్ కరోలినా ప్రజలు మరోసారి అదే రకమైన తీర్పునిచ్చారు. ట్రంప్‌ను ఓడించేలా మమ్మల్ని నడిపించారనడంలో ఎలాంటి సందేహం లేదు' అన్నారు.

# ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



కామారెడ్డి ఫిబ్రవరి 04 జనవాహిణి దోమకొండ మండల కేంద్రంలో దోమకొండ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది అని ఒక ప్రకటనలో ట్రస్టు మేనేజర్ బాబ్జి తెలపడం జరిగింది. డాక్టర్ షరీఫ్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేయడం జరిగిందని సుమారుగా 78 మంది వృద్ధులు ఈ వైద్య శిబిరానికి హాజరయ్యారని ట్రస్ట్ మేనేజర్ బాబ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు గణేష్ ,అపోలో ఫార్మసీ భూమయ్య ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 25 వ నంబరు గదిలో ప్రజావాణి

**- జిల్లా కలెక్టర్**



కామారెడ్డి, ఫిబ్రవరి 04 జనవాహిణి ఈ నెల 5 న సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని 25 నంబరు గదిలో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఇట్టి మార్పును గమనించి ప్రధాన సమావేశ మందిరం కి బదులుగా 25 నెంబరు గదిలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి తమ వినతులను అందజేయవలసినదిగా ఆయన సూచించారు. తిరిగి 12 వ తేదీ సోమవారం నుండి యదావిధిగా ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తామని అన్నారు.

# షబ్బీర్ అలీ కి శుభాకాంక్షలు తెలిపిన మధుయాష్కి గౌడ్



కామారెడ్డి ఫిబ్రవరి 04 జనవాహిణి హైదరాబాద్ లోని బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రభుత్వ సలహాదారులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన మాజీ మంత్రి షబ్బీర్ అలీ ని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా షబ్బీర్ అలీకి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పలు అంశాలపై చర్చించారు

# ఎమ్మెల్సీ ని సన్మానించిన జడ్పిటిసి తిరుమల్ గౌడ్



కామారెడ్డి ఫిబ్రవరి 04 జనవాహిణి

ఎమ్మెల్సీగా నియామకమైన మహేష్ కుమార్ గౌడ్ ను దోమకొండ జడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నిమ్మశంకర్, నాయకులు సీతారాం మధు, పందిరి మధుసూదన్ రెడ్డి, కదిరే గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆపరేషన్ నిమిత్తమై మహిళకు ఓ నెగిటివ్ రక్తం సకాలంలో అందజేత

**- రక్తదాతను అభినందించిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..**



కామారెడ్డి ఫిబ్రవరి 04 జనవాహిణి కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై లక్ష్మి (42) మహిళకు అత్యవసరంగా ఓ నెగెటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తం రక్తనిది కేంద్రాలలో లభించకపోవడంతో రెడ్డిపేట్ గ్రామానికి చెందిన ప్రశాంత్ గౌడ్ మానవతా దృక్పథంతో స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలిచాడని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎంతో మంది రక్తదాతలు ప్రతిరోజు ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందజేయడం జరుగుతుందని,రక్తదానం చేసిన ప్రతి రక్తదాత ప్రాణదాతనే అని అన్నారు. యువకులు రక్తదానం పట్ల అవగాహనను పెంచుకొని ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. రక్తదాత ప్రశాంత్ గౌడ్ కు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నల తరపున అభినందనలు తెలియజేశారు.

# లైన్స్ క్లబ్ అధ్వర్యంలో పాముకాటు బాధితురాలికి ఆర్థిక సహాయం మరియు క్యాన్సర్ అవగాహన కార్యక్రమం




పెద్దపల్లి: రామగిరిబీ ం(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) ఈరోజు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంగా సందర్భంగా లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోల్మురి శ్రీనివాస్ అధ్వర్యంలో ఎర్పాటు చేసిన కార్యక్రమంలో లైన్స్ క్లబ్ డైరెక్టర్స్ ,ప్రకృతి వైద్య నిపుణురాలు డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతి 10 మంది భారతీయులలో ఒకరు తమ జీవితకాలంలో క్యాన్సర్ బారిన పడతారని మరియు 15 మందిలో ఒకరు మరణిస్తారని నివేదికల ద్వారా తెలుస్తుంది.కావునక్యాన్సర్ గురించి అవగాహన పెంచడం, నివారణ, సరైన సమయంలో గుర్తించడం, చికిత్స విధానాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి ఏడాది ఫిబ్రవరి 4వ తేదీన క్యాన్సర్ డే జరుపుకుంటాం. ఎందుకంటే క్యాన్సర్ రోగం కంటే ఆ రోగం కల్పించే భయమే మనిషిని విపరీతంగా కృంగదీస్తుంటుంది. చక్కని ఆరోగ్య సూత్రాల్ని పాటిస్తూ.మెరుగైన జీవనశైలి అలవర్చుకుంటే.ఏ భయమూ ఉండదు అని తెలిపారు.అనంతరం కల్వచర్ల గ్రామంలో ఇటీవల కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్న సులిగే లక్ష్మి పొలంలో పని చేస్తున్న సమయంలో పాము కటుకు గురి అవడం కాలు మొత్తం ఇన్ఫెక్షన్ అవడం వల్ల మేజర్ ఆపరేషన్ జరిగింది దీనికి 5లక్షల వరకు ఖర్చు అయింది. భర్త చనిపోయాక కూలి పని చేస్తూ తన ఇద్దరి ఆడ పిల్లల వివాహం చేసి దినసరి కూలీగా పని చేసుకొంటూ జీవనం సాగిస్తున్న సమయంలో ఇలా జరగడంతో ఏ పని చేసుకోలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొన్న మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి లెన్స్ క్లబ్ దృష్టికి తీసుకు వెళ్ళగానే వారు వెంటనే స్పందించి బెల్లం శ్రీనివాస్ -1000, కుమార్ -2000,వెంకటేష్-1500, రవి కుమార్ -1500 ,బూర్ల సంజీవ్ 500 అందించడం జరిగింది.ఇంకా ఎవరైనా సహాయం చేయాలనుకునేవారు సులిగే లక్ష్మి-9704613400 ఫోన్ పే ద్వారా సహాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సింగరేణి లైజర్ ఆఫీసర్ గడ్డం గడ్డం శ్రావణ్ కుమార్,లైన్స్ క్లబ్ డైరెక్టర్స్ ,సివిల్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ బెల్లం శ్రీనివాస్, మేకల మారుతి, కళాధర్ రెడ్డి,తీగల శ్రీధర్, దోంతుల సురేష్ పాల్గొన్నారు.

# హుస్నాబాద్ నియోజక వర్గ పార్టీ కార్యాలయం లో ముఖ్య కార్యకర్తల సమావేశం



సిద్ధిపేట:హుస్నాబాద్ (జనవాహిని ప్రతినిధి టి.రాజేందర్) రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో వరంగల్ ఎంపీ అభ్యర్థిగా జిల్లా పరిషత్ చైర్మన్ %ఇతీ%: సుదీర్ కుమార్ గారికి పార్టీ అధిష్టానం అవకాశం ఇవ్వాలనీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ మాట్లాడుతూ... రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కరీంనగర్ పార్లమెంటు స్థానం నుండి పోటీ చేస్తున్న శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు గత అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుంటూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా పాలనలో జరుగుతున్న నిర్లక్ష్యం అమలు కాని పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే వరంగల్ పార్లమెంటు అభ్యర్థిగా ప్రస్తుత హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ గారికి అవకాశం కల్పించాలనీ పార్టీ అధినాయకత్వాన్ని కోరుతూ హుస్నాబాద్ నియోజకవర్గం పార్టీ ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజ చేసిన ఎమ్మెల్యే పాయం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి

బూర్గంపాడు మండల పర్యటనలో భాగంగా సారపాక సుందరయ్య నగర్ కాలనీలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈకార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా గౌడ కులస్తుల నూతన కార్యవర్గం ఏర్పాటు



## - ఏ గౌడ కులస్తులకు కష్టం వచ్చిన ముందుంట

## - అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్



**కామారెడ్డి ఫిబ్రవరి 04 జనవాహిని** కామారెడ్డి పట్టణంలోని రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్లో ఆదివారం జిల్లా గౌడ కులస్తుల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు కామారెడ్డి జిల్లాలోని ఏ మండలం, ఏ గ్రామంలోనైనా గౌడ కులస్తులకు కష్టం వస్తే తనకు తెలియగానే వారి సమస్యను పరిష్కరించేందుకు ముందు ఉంటానని గౌడ సంఘం జిల్లా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన పల్లె రమేష్ గౌడ్ అన్నారు. ఆదివారం సిరిసిల్ల రోడ్లో గల రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన గౌడ కులస్తుల సమక్షంలో, గౌరవ అధ్యక్షులు మోతే బాలరాజు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన రమేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాలలో అగ్రకులాల నాయకులు వారికి తొత్తులుగా ఉండే వారిని రాజకీయంగా ఎదిగానిస్తూ గౌడ కులస్తులను అనగ తొక్కుతున్నారని, మన కులంలో నుండే ఇద్దరు ఓ పార్టీలో ఉంటే, మరో ఇద్దరు ఇద్దరు మరో పార్టీలో ఉంటూ కలిసి ఉండడం లేదని దీంతో రాజకీయంగా మన మెదగలేకపోతున్నామన్నారు. మన కుల వృత్తి అయిన కళ్ళు అమ్మకాన్ని బూచిగా చూపెడుతూ మనలని రాజకీయంగా ఎదగనివ్వడం లేదన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలా అర్జున్ గౌడ్ మాట్లాడుతూ ఈ నూతన కమిటీ ప్రతి గౌడ కులస్తులకు న్యాయం చేసే విధంగా పనిచేస్తుందని రాష్ట్ర నాయకులను, జర్నలిస్టులను, న్యాయవాదులను కలుపుకొని గౌడ కులస్తులకు న్యాయం చేస్తూ ముందుకు వెళ్తామన్నారు. ఈ కమిటీ చేసే పనులు భావితరాలకు గుర్తుండే విధంగా కృషి చేయడం జరుగుతుందని, నూతన కమిటీ నాయకులు అన్నారు.అధ్యక్షులుగా పల్లె రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా టి బాలా అర్జున్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్గా బొంబోతుల లింగ గౌడ్, కోశాధికారిగా రామచంద్ర గౌడ్, ఉపాధ్యక్షులుగా బి శంకర్ గౌడ్, కే నర్సాగౌడ్, బి యాద గౌడ్, ఎం భూమా గౌడ్, సాయ గౌడ్, ఎం దశా గౌడ్, కార్యదర్శిలుగా అంకన్న గారి నాగరాజుగౌడ్, ధర్మగోని రాజా గౌడ్, బండారి సాయారాం గౌడ్ తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకొని, ప్రత్యేక ఆహ్వానితులుగా మోతే చక్రవర్తి గౌడ్, వెంకట్ గౌడ్ సైదుగోని, బట్టుపల్లి నరేష్ గౌడ్, ఈసీ మెంబర్గా రామాస్వామి గౌడ్, చెల్లాపురం వెంకట్ గౌడ్, ఇందూరి శ్రీనివాస్ గౌడ్, సిరీస్ గౌడ్, భిక్కనూర్ సిద్ధా గౌడ్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు ఉప్పల్వై గోపి గౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షులు తాటిపాముల నరస గౌడ్, మండలాల అధ్యక్షుడు నారా గౌడ్, నరస గౌడ్, పరిధిపేట రమేష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు ఎంజీ వేణుగోపాల్ గౌడ్, రంగోల మురళి గౌడ్, అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, ఇందూరి సిద్ధా గౌడ్, రవికుమార్ గౌడ్ ,బొంబోతుల నరేష్ గౌడ్ ,శేఖర్ గౌడ్, ముత్యంపేట రామ గౌడ్, నందివాడ బాబాగౌడ్, పల్లె దేవేందర్ గౌడ్ లతోపాటు సుమారు 500 మంది గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రైల్వే ట్రాక్ పై గుర్తుతెలియని శవం



**కామారెడ్డి ఫిబ్రవరి 04 జనవాహిని** కామారెడ్డి జిల్లాలో కామారెడ్డి – ఉప్పల్వాయి రైల్వే ట్రాక్ పై ఆదివారం సమయం ఉదయం 08:30 ముందు, ఒక గుర్తు తెలియని పురుషుడు వయస్సు 35 – 40 ఏళ్ల మధ్య గల గుర్తుతెలియని మగ శవం కనుగొన్నట్లు కామారెడ్డి రైల్వే ఎస్ ఐ తావ్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు గుర్తుతెలియని రైలు డీకొన్నదా, రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడా అనే విషయం విచారణలో తేలనుందని తెలిపారు మృతుని ఎత్తు 5.5, చామనఛాయ రంగు ఉన్నాడని గుర్తిస్తే 9703217723 , 9866416566 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు

# అపరిచితుల కదలికల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - హుస్నాబాద్ సిఐ ఎర్రోల కిరణ్ ....



**సిద్ధిపేట:హుస్నాబాద్( జనవాహిని ప్రతినిధి టి.రాజేందర్)**

హుస్నాబాద్ సర్కిల్ పరిధిలోని హుస్నాబాద్ ,కోహెడ మరియు అక్కన్నపేట్ మండలాలలోని ప్రజలు అపరిచిత వ్యక్తుల కదలికల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిఐ కిరణ్ సూచించారు ...ఎవరైనా పరిచితులు,అనుమానాస్పదంగా కనపడితే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు ...దొంగతనాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ,ముఖ్యంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు ...పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచామని ,అనుమానితులను ఆధునిక టెక్నాలజీ పాపిలాన్ సాఫ్ట్వేర్ సహాయంతో తనిఖీ చేస్తున్నామని ,పగలు మరియు రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ విస్తృతం చేసినట్లు తెలిపారు ...ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలిపారు ...

# బంజర్ ప్రీమియం లీగ్

## - సీజన్ 1 క్రికెట్ బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పాయం







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి**

– బూర్గంపాడు మండలం బంజర్ ప్రీమియం లీగ్ సీజన్ వన్ క్రికెట్ టోర్నమెంట్ ముగిసిన తర్వాత గెలిచినటువంటి విన్నర్, రన్నర్ జట్లను అభినందించిన పాయం అనంతరం మాట్లాడుతూ క్రీడల వలన క్రమశిక్షణ కెప్టెన్సీ మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని అంతేకాకుండా క్రీడల వలన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి విజయతీరానికి చేరడానికి సహాయపడతాయని అంతేకాకుండా క్రీడలతో పాటు చదువుకొని క్రమాన్ని శిక్షణతో ఉన్నతమైన ఉద్యోగాలు సాధించవచ్చు అని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి మరి ఎన్నో క్రీడలు ఆడడానికి ప్రోత్సహిస్తానని క్రీడల వలన చెడు మార్గము పట్టకుండా ఎంతో దోహదపడతాయని సూచించారు అనంతరం గెలిచిన జట్టులకు బహుమతి ప్రధానోత్సవం చేసిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి**

బూర్గంపాడు మండలం గోపాలపురం గ్రామంలో చర్ప వెంకటేశ్వర్లు – నాగమణి దంపతుల కుమార్తెలు చరణ్య శశిర ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అసైన్డ్ భూముల పట్టాదారులకు పర్మినెంట్ పట్టాలు ఇవ్వాలని

## - ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దళితరత్న ఏర్పుల శ్రీనివాస్



**పటాన్చెరు ఫిబ్రవరి 4 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)**

:సంగారెడ్డి జిల్లా జిన్నారం కేంద్రంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దళితరత్న ఏర్పుల శ్రీనివాస్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వం ద్వారా గ్రామాలలో అసైన్డ్ భూములను అసైన్ చట్టం ద్వారా పట్టాలు ఇచ్చి వారి జీవన స్థితిగతులు మారి ఆర్థిక సామాజిక పరిస్థితులు మెరుగుపడే విధంగా జీవనం కొనసాగించుటకు, గుట్టలు, కొండలు, రాళ్లు, రప్పలను, చెమటోడ్చి రెక్కలు ముక్కలు చేసుకుని రెక్కాడితే గాని డొక్కనిండని దుర్భర పరిస్థితులలో ప్రభుత్వం ద్వారాకేటాయించినటువంటి లావాని పట్టా భూములు చెమటోడ్చి కష్టపడి భూములను చదును చేసుకుని వ్యవసాయాన్ని కొనసాగిస్తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర టి.ఆర్.ఎస్. ప్రభుత్వం, గతంలో బడుగు బలహీన వర్గాల ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీల శ్రేయస్సును మరిచి వందలాది ఎకరాల లావణ్య పట్టా భూములను రైతులను మోసం చేసే విధంగా దగా చేసి బలవంతంగా కంపెనీల పేరుతో కంపెనీలను నెలకొల్పడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అసైన్డ్ పటాదారుల నుండి భూములను గుంజుకోవడానికి ప్రయత్నం జరిగింది,గతంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం అసైన్డ్ భూములను పంపిణీ చేయడం జరిగింది,కానీ గత టి,ఆర్ఎస్, ప్రభుత్వం మోసపూరిత నిర్ణయాల వల్ల బడుగు బలహీనవర్గాల అసైన్డ్ పట్టాదారు రైతులు తమ భూములు కోల్పోతామేమో అనే ఆవేదనతో సతమతమవుతూ ప్రభుత్వ ద్వారా వచ్చేటువంటి ప్రభుత్వ సహాయాలను కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొందని, కుటుంబాలకు ఇక ఆర్థిక సామాజిక భరోసా కరువై భవిష్యత్తు జీవన విధానం దరిద్రంగా మారే అవకాశం ఉందని దిగులు చెందుతున్నారు.అందుకోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అసైన్డ్ పట్టాదారుల రైతులకు శాశ్వత పట్టాలని ఇచ్చి వీరి జీవితాలలో చిరునవ్వులు చూడాల్సిన అవసరం నేటి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఆధారపడి ఉంది,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అసైన్డ్ పట్టా భూములను పర్మినెంట్ పట్టా భూములుగా ప్రకటించాలి,రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయంలో అనేక సంవత్సరాలుగా ఔట్సోర్సింగ్, కాంటాక్ట్ ద్వారా పద్ధతుల ద్వారా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నటువంటి వ్యక్తులకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పర్మిట్ చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నానని, మరియురాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగాలు లేక, ఉపాధి కరువైన యువతీ యువకులకు, వారి వారి ప్రతిభ ఆధారంగా సబ్సిడీ ద్వారా ప్రభుత్వమే స్వయంగా ఆర్థిక సాయం అందించి వారి వారి జీవన స్థితిగతులు మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవాలని, మరియు భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాలలో చేర్చాలని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, లాంటి మహనీయుల జీవిత చరిత్రలను కూడా పాఠాంశాల్లో చేర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

# కాలనీలో సమస్యలు వెంటనే పరిష్కరిస్తా పాయం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి**

బూర్గంపాడు మండలం సారపాక శ్రీరామ్ నగర్ కాలనీ లో పర్యటించి గ్రామంలోని సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకోగా వీధిలైట్లు, సైడ్ రైమ్స్, సిసి రోడ్లు, మంచినీటి పంపు సౌకర్యాల కొరకు స్థానిక ప్రజలు తెలియపరిచారు. వెంటనే స్పందించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అధికారులను పిలిపించి వెంటనే సమస్యలపై కావలసిన విధివిధానాలను ఏర్పాటు చేసి గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని అధికారులకు తగు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం

### -సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి





**పటాన్చెరు ఫిబ్రవరి 4 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)** బీ భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ కార్యకర్తల వృస్తుత స్థాయి సమావేశం మెదక్ పార్లమెంట్ కన్వీనర్ సంగమేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఈకార్యక్రమంలో ముఖ్య అతిధి సిర్పూర్ కాగస్ నగర్ శాసనసభ్యులు హరిష్ బాబు మరియు మాజీ శాసనసభ్యులు ఎమ్ రఘునంద్ రావు మాజీ శాసనసభ్యులు ఈటెల రాజేందర్ మరియు మెదక్ జిల్లా అధ్యక్షులు మరియు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మరియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మరియు పార్లమెంట్ స్థాయి నాయకులు మరియు నియోజకవర్గం స్థాయి నాయకులు మరియు మండల స్థాయి నాయకులు శక్తి కేంద్ర స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు



**(జనవహిణి బ్యూరో భానుబాబు)** బీసీల జీవిత కాల వాంఛ అయిన కుల గణనకు ఆమోదం తెలిపిన తెలంగాణ క్యాబినెట్ కి ధన్యవాదాలుమేమెంతో మాకంత అన్న నినాదాన్ని నిజం చేయడంలో కుల గణన తొలి అడుగుతొలి అడుగుకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క గారికి, తెలంగాణ క్యాబినెట్ మంత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలుఅణగారిన వర్గాల ఆకాంక్షలు నెరవేరాలంటే జనాభా లెక్కలు తేలాలిఅందుకే కుల గణనకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసిందిబీసీలు అంటే వెనకబడ్డ కులాలు కాదు రాష్ట్రానికి, దేశానికి వెన్నెముక వర్గాలువారి సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందడానికి ఈరోజు క్యాబినెట్ తీసుకున్న నిర్ణయమే సాక్ష్యంసంక్షేమమే మా అజెండా.. సమాజిక న్యాయమే మా జెండా

# గోర్ షిక్ వాడి గోర్ సేన ఫిబ్రవరి 15న ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలి



**జన వాహిని న్యూస్ (ప్రతినిధి) కృష్ణ జనవరి 04**

మహ్మదాబాద్ మండల కేంద్రంలో గోర్ శిక్వాడి,గోర్ సేన మండల అధ్యక్షులు కే గోపాల్ ,%ఎ%. పాండు కరోబార్,%ఎ%. దేవుల హసాభి వారి ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాల నుంచి బంజారా తాండలను అభివృద్ధి బాటలో నడిపించిన గ్రామ గిరిజన బంజారా గ్రామ సర్పంచ్ లైన %ూ%.గీతా పాండు , (మంగంపేట తండా) %ూ%.నిలేష్ నాయక్(ముందలి తండ) భామినిబాయి (అన్న రెడ్డి పల్లి తండా) , సాలి బాయి (బోరింగ్ తండా), శంకర్ నాయక్( ఎలికి చేరువు తండా), బాలాజీ (బొమ్మిని కుంట తండా), చాంది చందర్ (సంగాయపల్లి తండా), రమేష్ (ఆముదల గడ్డ తండా), రవి గోవిందపల్లి తండల సర్పంచ్ లకు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోర్ సిక్వాడి, గోర్ సేన జిల్లా వాసులు కే .ప్రభు నాయక్ %చీ%.సూర్య నాయక్, పాల్గున చత్రపతి, వీరితోపాటు ఉపాధ్యాయులు కే. పాండు. %ఖ%.లక్ష్మణ్, దేవుజా,శంకర్, భాష ,సూర్య, రఘు,శాంతి బాయి ,లక్ష్మి మోహన్ ఆంజ్యా ,బాలు పాండు ,లోక్య చంద్ర్య లక్ష్మణ్ ,రవి ,వినోద్ ,పాండు ,లక్ష్మణ్ అనిల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పార్లమెంట్ సన్నహాక సమావేశం లో పాల్గొన్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు




### పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు ఫిబ్రవరి 4 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)**

బీసంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన.. బిఆర్ఎస్ పార్టీ పటాన్చెరు నియోజకవర్గ స్థాయి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తన్నీరు హరీష్ రావు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో.. బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ శ్రీరామరక్ష అని తెలిపారు. పార్లమెంటులో తెలంగాణ గొంతుక వినిపించాలంటే.. పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ స్థానం నుండి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని నియోజకవర్గ బి ఆర్



ఎస్ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు పార్టీ సీనియర్లు నాయకులు కార్యకర్తలు మహిళలు మహిళ నాయకురాలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొని సన్నహాక సమావేశాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# పదవులు లేకున్నా ప్రజాసేవలో ఉండటం గొప్పతనం

### - కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్-(జనవహిణి బ్యూరో భానుబాబు)** గంభీరావుపేట మండల తాజా మాజీ సర్పంచ్ ల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి హాజరునిజాన్ని నమ్మకుండా చేసి..కాంగ్రెస్ అబద్దాలు ప్రచారం చేసి ఓట్లు దండుకుందిఏ ప్రభుత్వ శాఖలో ఎన్ని ఖాళీలు ఉన్నాయో ఫిబ్రవరి చివరి వరకు ప్రభుత్వం స్పష్టం చేయాలిఅబ్దుల్ కలాం ఆశయాలను... తెలంగాణ ఉద్యమనేత కేసీఆర్ అమలు చేశారు రాజకీయ నాయకులకు పదవి విరమణ అనేది ఉండదుమాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కలలుకన్న పుర పథకాన్ని దేశంలోనే పూర్తి స్థాయిలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేశారుప్రజాస్వామ్యంలో పదవులు వస్తుంటాయి పోతుంటాయి... అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి శాశ్వతంగా ఉంటుందని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.గంభీరావు పేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన తాజా మాజీ సర్పంచ్ ల సన్మాన కార్యక్రమం గజసింగారం లో ఆదివారం జరుగగా టేస్కాబ్ చైర్మన్ కొండూరి రవిందర్ రావు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా బోయినపల్లి



వినోద్ కుమార్ మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారు ప్రవేశపెట్టిన ప్రొవైడింగ్ అర్బన్ అమెనిటీస్ ఇన్ రూరల్ ఏరియాస్ పథకాన్ని దేశంలోనే మొట్టమొదటి సారిగా పదేళ్ల పాలన కాలంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తి స్థాయిలో అమలు చేశారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాక ముందు గ్రామాలు అభివృద్ధి జరగలేదని...2014లో కేసీఆర్ గారు సీఎం అయ్యాక పదేళ్ల కాలంలో గ్రామాలను అభివృద్ధి లో అగ్రగామిగా తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అబద్దాలు చెప్పి దొడ్డిదారిలో అధికారంలోకి వచ్చిందని, నిజాన్ని నమ్మకుండా చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారని అన్నారు. పదేళ్ల కాలంలో కేసీఆర్ సర్కారు 1.61లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగులకు జనవరి,ఫిబ్రవరి నెలల్లో సీఎం రేవంత్ రెడ్డి జీతాలు వేశారో లేదో నిజం చెప్పాలని అన్నారు.డిసెంబర్ 24 వరకు 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు నింపుతామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పాడని, ఏ శాఖలో ఎన్ని ఖాళీలు ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు.ఫిబ్రవరి చివరి వరకు ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు.గత ప్రభుత్వ హయాంలో 7వేల మంది స్టాఫ్ నర్సుల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి, పరీక్ష నిర్వహిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని దుయ్యబట్టారు.ప్రతి గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేసి ప్రతి ఏడాది కోట్లాది మొక్కలు నాటడం జరిగిందని, ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డు, స్మశానవాటికలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

# యువత క్రీడల్లో రాణించి దేశానికి, పుట్టినగడ్డకు మంచి పేరు తీసుకొని రావాలి

### - నంద్యాల బీజేపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు.

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 4. జనవాహిణి న్యూస్.**

దేశవ్యాప్తంగా యువత క్రీడల్లో రాణించాలని నంద్యాల బీజేపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని క్రీడా మైదానాల్లో యువతతో చిట్,చాట్ మాట్లాడారు. క్రీడల్లో యువతకువన్న మక్కువను కళ్ళారా చూసి వారితో కాసేపు క్రీడల్లో పాల్గొన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని ఎవరెవరికి ఏ క్రీడల్లో నైపుణ్యం, ఆసక్తి వుందో అడగి తెలుసుకున్నారు. క్రీడలు ఆడేందుకు సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు యువతకు క్రీడలు ఎంతో అవసరం అన్నారు. దేశవ్యాప్తంగా యువత క్రీడల్లో రాణించాలని అన్నారు. యువత క్రీడల్లో రాణించి దేశానికి, పుట్టిన గడ్డకు మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. క్రీడాకారుల్లో ఎందరో నైపుణ్యం ఉన్నా కుటుంబ పరిస్థితుల వల్ల ఉన్నతస్థాయికి చేరుకొలేకపోతున్నారని అన్నారు. లక్షం సాధించాలని అనుకునే క్రీడాకారులకు తనవంతు సహాయం అందిస్తామని అన్నారు. క్రీడల్లో మంచి నైపుణ్యం వున్నవారికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. విద్యార్థి దశలో స్నేహితులతో క్రికెట్, షటిల్,



కబాడి పోటీల్లో చురుకుగా పాల్గొనే వాడినని వారిముందు చిన్ననాటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. పొలం పనులు,వ్యాపారాల్లో బిజీగా వుండడంతో క్రీడలకు దూరంగా ఉన్నానని చెప్పడంతో యువత క్రికెట్ ఆడాలని పట్టుబట్టడంతో కాసేపు సరదాగా క్రికెట్ ఆడి లోపల వున్న కోరికను తెరుచుకొని సంతోషానికి హద్దులు లేకుండాపోయాయి. ఇకపై వారంలో ఒక్కరోజైనా మితో పాటు క్రీడల్లో పాల్గొంటానని అన్నారు. ఆయన వెంట బీజేపి పట్టణ అధ్యక్షులు కసెట్టీ చంద్రశేఖర్, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి సిద్దిపేట సిపి



సిద్దిపేట జనవాహిని న్యూస్ (ప్రతినిధి)లోన్ యాప్,, లాటరి, పార్ట్ టైమ్ జాబ్, విదేశీ ప్రయాణం, తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభం, పాన్ కార్డ్ అప్డేట్స్, ఆధార్ కార్డు లింక్, పేర్లతో సైబర్ మోసాలు, మెసేజ్ రాగానే ఆశపడి మోసపోకండి అప్రమత్తంగా ఉండండి.అని గూగుల్లో సెర్చ్ చేసి ఆన్లైన్ ట్రాన్జక్షన్ చేయకండి, ఆన్లైన్లో యాప్ ల గురించి వెతకకండి, డబ్బులు పంపించి మోసపోకండి టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు తక్షణమే కాల్ చేయండిఈ సంవత్సరం ఈ రోజు వరకు ? 16,39,183/- లక్షల రూపాయలు ఫ్రీజ్ చేయడం జరిగింది. త్వరలో విడతలవారీగా సంబంధిత బాధితుల అకౌంట్లో, బ్యాంకుల ద్వారా జమవుతాయి. అని లిపోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధసైబర్ నేరగాళ్లు లిఆశ, భయం అనే రెండు అంశాల మీద సైబర్ నేరస్తులు సైబర్ నేరాలు చేస్తున్నారు.పై సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సైబర్ నేరం జరగగానే 1930 కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలి సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక బాధితుడికిలి గుర్తు తెలియని సైబర్ నేరగాడు బ్యాలెన్స్ ఎంక్వయిరీ స్టేట్మెంట్ మెసేజ్ పంపించాడు, మెసేజ్ ఓపెన్ చేయగానే మూడు నాలుగు విడతలుగా 40,000/- వేల రూపాయలు డెబిట్ అయినాయి వెంటనే అనుమానం వచ్చిన సదరు బాధితుడు జాతీయ సైబర్ సెల్ నెంబర్ 1930 ఫోన్ చేసి వివరాలు తెలిపి ఫిర్యాదు చేయడం జరిగిం.సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక బాధితుడికిలి గుర్తుతెలియని సైబర్ నేరగాడు %బూా% ఇన్వెస్ట్మెంట్ యాప్ పంపించి ఇందులో పెట్టుబడి పెడితే తక్కువ కాలంలో ఎక్కువ మొత్తంలో లాభాలు వస్తాయని చెప్పగానే అది నమ్మిన సదరు బాధితుడు లింక్ ఓపెన్ చేసి సైబర్ నేరగాడు చెప్పిన విధంగా 5000, పంపించగా 10000 రూపాయలు వచ్చాయి, 10000 పంపిస్తే 20 వేల రూపాయలు వచ్చాయి. ఇదే ఆశతో సదరు బాధితుడు నాలుగైదు విడతలుగా 1,01,400/- రూపాయలు పంపించాడు డబ్బులు రాకపోయేసరికి అనుమానం వచ్చిన సదురు బాధితుడు ఆ లింకును ఓపెన్ చేసి చూడగా బ్లాక్ చేసి ఉంది వెంటనే జాతీయ సైబర్ సెల్ నెంబర్ 1930 ఫోన్ చేసి వివరాలు తెలిపి ఫిర్యాదు చేయడం జరిగింది. వారు వెంటనే స్పందించి సైబర్ నేరగాడి అకౌంట్లో ఉన్న 74,775/- రూపాయలు ఫ్రిజ్ చేయడం జరిగింది

# తెలంగాణ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ క్యాలండర్ ఆవిష్కరణ

**జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరణ**





రాజన్న సిరిసిల్ల జిల్లా /నజనవాహిని న్యూస్ (ప్రతినిధి)

తెలంగాణ మెడికల్ ల్యాబ్ టెక్నిషియన్స్ రాజన్న సిరిసిల్లా జిల్లా అసోసియేషన్ 2024 క్యాలండర్ను జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ ఆవిష్కరణ లో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అఫ్తాబ్ అహ్మద్ ఖాన్ డిస్టిక్ ప్రెసిడెంట్ బి. జనార్ధన్ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ ఎండి.అజీజ్ , ఎస్ .సత్యనారాయణ ,జి సురేందర్ ,జి లక్ష్మీనారాయణ ,డి రవీందర్, పి రాణి ,ఏ శ్వేత డయాగ్నస్టిక్స్ సెంటర్ సిబ్బంది అసోసియేషన్ మెంబర్స్ పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన మహమ్మదాబాద్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ డి. సురేష్






జనవాహిని న్యూస్ (ప్రతినిధి) కృష్ణ జనవరి 04

(మహ్మదాబాద్ ) గండీడు మండల పరిధిలోని పగిడ్యల్ గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి కుమారునీపై ప్రేమ వ్యవహారంలో మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేయడంతో ఎస్సై జనవరి 17 న కేసు రిజిస్టర్ చేశాడు జనవరి 20 వ రోజున ఇట్టి కేసు సెక్షన్ 12/20 24 .417 . 420 ఐపిసి ప్రకారం బాధితుని రిమాండ్ చేశారు, జనవరి 22న బాధితుడు బెయిల్ పై బయటకు వచ్చారు అయితే ఇట్టి ఫిర్యాదు పై ఎస్సై బాధితుని దగ్గర లంచముగా 50వేల రూపాయలు డిమాండ్ చేశారు లేదంటే పెద్ద సెక్షన్లు వేస్తానని బెదిరించడంతో బాధితుడు అడ్వాన్సుగా 30,000 వేల రూపాయలుచెల్లించారు, అయితే మిగతా 20,000 వేల రూపాయలు బెయిల్ పై వచ్చిన తర్వాత ఇస్తానని చెప్పడంతో అతనిపై మిగతా నగదు కొరకు డిమాండ్ చేస్తూ మిగతా డబ్బులు ఇవ్వకపోతే నీ తల్లిదండ్రులపై చెల్లిపై కూడా కేసు చేస్తానని బెదిరించడం తోఏసీబీ అధికారులను ఆశ్రయించిన బాధితుడు అట్టి డబ్బులను ఎస్సై డి .సురేష్ గారికి ఇవ్వడానికి వెళ్ళగా ఎస్సైపోలీస్ స్టేషన్ లో ఉండే రైటర్ అయినా కానిస్టేబుల్ ఇస్మాయిల్ కు ఇవ్వమని చెప్పడంతో అతడు ఇవ్వడానికి వెళితే పక్కనే ఉన్న జిరాక్స్ సెంటర్ యజమాని మూసాకి 20,000 డబ్బులు ఇవ్వమని చెప్పడంతో బాధితుడు పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న జిరాక్స్ సెంటర్ యజమాని మూసా దగ్గరకు వెళ్లి 20వేల రూపాయలు చెల్లించడం జరిగింది ఇట్టి విషయాన్ని పసిగట్టిన ఏసీబీ అధికారులు చాకచక్యంగా వెళ్లి మూసాను పట్టుకోనీ విచారించగా ఇట్టి డబ్బులు ఎస్సైగారే నాకు ఇవ్వమని చెప్పడంతో నేను తీసుకున్నానని చెప్పడంతో తక్షణమే పోలీస్ స్టేషన్లోకి పరుగులు తీసిన ఏసీబీ అధికారులు ఎస్సై గారిని కానిస్టేబుల్ ఇస్మాయిల్ ని విచారించగా వాస్తవమే అని చెప్పడంతో సమయం 8 గంటల 45 నిమిషాలకు ఎస్సై డి. సురేష్ పై మరియు మిగతా ఇద్దరిపైకేసు ఫైల్ చేసి హైదరాబాద్ ఏసీబీ కోర్టు నాంపల్లి కి తరలించడం జరుగుతుందని ఏసీబీ మహబూబ్నగర్ డిఎస్పి బి. శ్రీకృష్ణ గౌడ్ తెలపడం జరిగింది. అయితే ఇలాంటి వారు ప్రజలను భయభ్రాంతులను చేసిన లంచం అడిగిన మా ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఎప్పుడైనా ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు.

# పాతపెన్షన్ పై ఉద్యోగు లను ఉపాధ్యాయులను మోసగించిన ప్రభుత్వం...ఎస్టీయూ.




నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 4. జనవాహిణి న్యూస్.2019 మహాపాదయాత్రలో ఆనాటి ప్రతిపక్షనేత నేటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చినటువంటి హామీ సిపిఎస్ రద్దు పాత పెన్షన్ పునరుద్ధరణ నెరవేర్చకపోగా ఉద్యోగులను ఉపాధ్యాయులను ఈ ప్రభుత్వం మోసగించిందని అటువంటి ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే అర్హత లేదని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న విమర్శించారు. ఈ మేరకు తేదీ 04-02-2024 న ఆదివారం నంద్యాల పట్టణంలోని నేషనల్ పీజీ కాలేజీ సమావేశపాల నందు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నంద్యాల జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎం.అజం బేగ్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 పాదయాత్ర సందర్భంగా అనేక వందలసార్లు అధికారంలోకి వచ్చిన వారంలోపే సిపిఎస్లు రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు కావస్తున్నా, రద్దు చేయకపోగా జిపిఎస్ పేరుతో కొత్త నాటకానికి తెర తీసి 13లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లను మరియు వారి కుటుంబ సభ్యులతో కలిపి 70లక్షల మంది ఓటర్లను మోసం చేశారని అటువంటి ఈ ప్రభుత్వానికి రాబోయే 2024 సాధారణ ఎన్నికలలో గుణపాఠం నేర్పించడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. అశాస్త్రీయమైన జాతీయ విద్యా విధానం పేరుతో ఆంధ్ర ప్రదేశ్ లో పాఠశాల విద్యారంగాన్ని నిర్వీర్యం చేశారని,3,4,5 తరగతులు విలీనం చేసి ప్రాథమిక పాఠశాలలను చిన్నాభిన్నం చేశారని ఫలితంగా 9000 పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయని,సుమారు నాలుగు లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలు వదిలివేసి ప్రైవేటు బాట పట్టారని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆరోపించారు. గత ఐదు సంవత్సరాలుగా ఉద్యోగులకు ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలను చెల్లించకుండా సుమారు 30వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం బకాయి పడిందని వీటి ప్రభావం రాబోయే సాధారణ ఎన్నికల పైన నూటికి నూరు శాతం చూపిస్తామని తెలియజేశారు. పాఠశాల విద్యకు గొడ్డలి పెట్టు లాంటి జీఓ నం. 117 ను రద్దు చేయాలని, 3,4,5 తరగతుల విలీనమును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. 12వ వేతన సవరణ సంఘం నియమించి సంవత్సర కాలం గడుస్తున్నప్పటికీ ఇంతవరకు 12వ పి.ఆర్.సి కమిషనర్ మన్మోహన్ సింగ్ ఎక్కడ ఉన్నారో తెలియదని కమిషన్ పనిచేస్తుందా? చేయదా ? తెలియజేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్రవ్యాప్తంగా కస్తూర్బా పాఠశాలల ఉపాధ్యాయులకు కనీస వేతనం చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదర్శ పాఠశాలలను పాఠశాల విద్యా రంగంలో విలీనం చేసి జీరో వన్ జీరో (010)హెడ్ ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న ఉద్యోగు లందరికీ ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా సెలవులు,సౌలభ్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను విభజించి పాలిస్తున్న ఈ ప్రభుత్వానికి రాబోయే 2024 సాధారణ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని,ఆ మేరకు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను ఒకే తాటిపైకి తీసుకొని వచ్చి ఉమ్మడి ఉద్యమాలను నిర్మించి క్షేత్రస్థాయిలో ఈ ప్రభుత్వం యొక్క అభివృద్ధి నిరోధక చర్యలను,ఆర్థిక విధ్వంసాన్ని,ప్రకృతి వనరుల దోపిడిని ప్రజలకు వివరించి ప్రచారం చేస్తామని,ఉద్యోగ ఉపాధ్యాయులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు గతంలో మనుగడ సాధించినట్లుగా చరిత్రలో లేదని ఈ ప్రభుత్వం కూడా కాలగర్భంలో కలిసిపోతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్టియు నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈవి.గోపాలకృష్ణ,రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఇక్బాల్,ఎన్నికల అధికారిగా కడప జిల్లా సీనియర్ నాయకులు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కె.బాలగంగి రెడ్డి,ఎన్నికల పరిశీలకులుగా కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్.గోకారి, సీనియర్ నాయకులు వై వెంకట్రామిరెడ్డి, యు.సుబ్బరాయుడు, పి.శివ శంకర్, జీవీఎస్ ప్రసాద్ రెడ్డి, జి.నాగేంద్ర కుమార్, జిల్లా ఆర్థిక కార్యదర్శి పి శివప్రసాద్, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో అధికారుల ఆగడాలకు అంతేలేదా..?

**ఆవేదన వ్యక్తం చేస్తున్న దేవస్థాన సిబ్బంది**

**మామూలు ఇవ్వకుంటే కుతంత్రాలు సెలవులు ఇవ్వమంటే బెదిరింపులు**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి / 4 / జనవాహిని న్యూస్ (ప్రతినిధి)తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం అయిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో అధికారుల ఆగడాలకు అంతే లేకుండా పోయిందని క్రింది స్థాయి ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి దానిలో వాటా కావాలని అటెండర్ నుండి వేద పండితుల వరకు వారికి భక్తులు ఇచ్చే చిన్న చిన్న దక్షిణలో వచ్చే పై ఆదాయంలో వాటా కావాలని ఉన్నత స్థాయి అధికారులే ఇబ్బందులకు గురి చేస్తున్నారని దేవస్థానం ఉద్యోగులే వివరిస్తున్నారు. ఇలా ప్రతి దానిలో వాటాలు ఇవ్వకుంటే విధులలో ఆటంకాలు సృష్టిస్తున్నారని , ఆపద ఉన్న సమయంలో సెలవులు అడిగితే బెదిరిస్తూరనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా దైవదర్శనానికి వచ్చే వి.ఐ.పిలు దర్శనానంతరం దేవస్థానం సిబ్బందికి , అందులో ముఖ్యంగా వేద పండితులకు ఎంతో కొంత దక్షిణను ఇచ్చి ఆశీర్వచనం తీసుకుంటుంటారు. ఇలా వచ్చినటువంటి మూలధనంలో కొంత ఉన్నత స్థాయి అధికారులే మూడవ వ్యక్తుల చేత మూడుపూలు తీసుకుంటున్నారని దేవస్థానంలో పనిచేసే ఉద్యోగులే గోడు వెళ్ళబోసుకుంటున్నారు. లక్షలలో జీతాలు తీసుకొని విధులు సక్రమంగా నిర్వర్తించక భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించలేక కాలయాపన చేస్తూన్న అధికారులకు మాత్రం కింది స్థాయి నుండి వచ్చే దక్షిణ విషయంలో శ్రద్ధ చూపించడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. దేవస్థాన ఉన్నతాధికారులు ఇప్పటికైనా భక్తులకు కావాల్సిన సౌకర్యాలపై శ్రద్ధ వహించి దేవాలయ ప్రతిష్టకు భంగం కలగకుండా దేవస్థానం అప్రతిష్ట పాలు కాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని దేవస్థానం ఉద్యోగులే కోరుతున్నారు.

జనవాహిని
ప్రతిక్షణం ప్రజలపక్షం




## ఓటీటీలోకి గుంటూరు కారం మూవీ.. స్ట్రీమింగ్ ఎందులోనంటే..!

**ఈ నెల 9 నుంచి నెట్ ఫ్లిక్స్ లో ప్రసారం**

**మహేశ్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషనల్ లో వచ్చిన లేటెస్ట్ హిట్**

**థియేటర్లలో మిక్స్ డ్ టాక్..**

**రూ.215 కోట్లు కలెక్ట్ చేసిన మూవీ**

సూపర్ స్టార్ మహేశ్ బాబు లేటెస్ట్ మూవీ గుంటూరు కారం ఓటీటీలోకి వచ్చేస్తోంది. ప్రముఖ సంస్థ నెట్ ఫ్లిక్స్ లో ఈ నెల 9 నుంచి ప్రసారం కానుంది. త్రివిక్రమ్ దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా, శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా తెరకెక్కిన గుంటూరు కారం సినిమా సంక్రాంతి కానుకగా థియేటర్లలో విడుదలైంది. అయితే, మిక్స్ డ్ టాక్ రావడంతో థియేటర్లకు వెళ్లి చూసేందుకు ప్రేక్షకులు పెద్దగా ఇంట్రెస్ట్ చూపలేదు. మొదటి రోజు రూ.100 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు రాబట్టిన ఈ మూవీ.. లాంగ్ రన్ లో మొత్తం రూ.215 కోట్లు కలెక్ట్ చేసింది. థియేటర్ దాకా వెళ్లి చూడని ప్రేక్షకులు ఓటీటీలో స్ట్రీమింగ్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారు. థియేట్రికల్ రన్ ముగియడంతో ఈ సినిమాను ఈ నెల 9 నుంచి నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు.

# సుహాస్ కెరీర్‌కు డేంజర్ బెల్స్ మోగుతున్నాయా..?

అదేంటి అంత మాట అంటున్నారు.. మనోడు నటించిన సినిమాలన్నీ బాగానే ఆడుతున్నాయి కదా.. పైగా బాక్సాఫీస్ దగ్గర కూడా కాసుల వర్షం ురిపిస్తున్నాయి.. రెట్టింపు లాభాలు తీసుకొస్తున్నాయి.. అన్నింటికీ మించి చేతిలో అరడజన్ సినిమాలు ఉన్నాయి.. ఇంకేంటి.. ఇలాంటి టైమ్‌లో ఇంకా ంజర్ బెల్స్ ఏంటి అనుకుంటున్నారు కదా..? వినడానికి కాస్త విచిత్రంగా అనిపించినా కూడా ఇదే నిజం. సుహాస్ ఏం చేసినా టైమ్ బాగానే ఉంది బట్టి ఏం కనిపించడం లేదు కానీ కథల విషయంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా అసలు సినిమా అప్పుడు కనిపించడం ఖాయం. బేసిక్‌గా సుహాస్ రో కాదు.. చిన్న చిన్న కారెక్టర్లు చేసుకుంటూ హీరోగా మారాడు.. ప్రమోషన్ వచ్చిన తర్వాత కూడా మధ్యలో కొన్ని విలన్ కారెక్టర్లతో పాటు మెడియన్‌గానూ నటించాడు సుహాస్.అలాంటి సమయంలోనే మూడేళ్ల కింద కరోనా సమయంలో కలర్ ఫోటో సినిమా చేశాడు. ఈ సినిమా ఓటీటీలో చ్చింది కాబట్టి హాయిగా చూసేశారు ఆడియన్స్. ఆ తర్వాత రెండేళ్లు గ్యాప్ తీసుకుని రైటర్ పద్మభూషణ్ చేశాడు. అది కూడా బాగానే ఆడింది. ందులో కలర్ ఫోటో ఎమోషనల్ సినిమా అయితే.. రైటర్ పద్మభూషణ్ ఎంటర్‌టైనర్. తాజాగా విడుదలైన అంబాజీపేట మ్యారేజీ బ్యాండ్ సినిమా ూడా ఎమోషనల్ సినిమానే. కొత్త దర్శకుడు దుశ్యంత్ కటికనేని తెరకెక్కించిన ఈ సినిమాను గీతా ఆర్ట్స్ 2 నిర్మించడంతో అంచనాలు బాగానే న్నాయి. దానికి తగ్గట్టుగానే ప్రీమియర్స్ నుంచే సినిమాకు టాక్ బాగానే వచ్చింది. మొదటి రోజు 2.5 కోట్ల వరకు గ్రాస్ కూడా వసూలు చేసింది ఈ త్రం. అయితే ఈ సినిమాకు ప్రశంసలు ఎంతగా వస్తున్నాయో.. విమర్శలు కూడా అంతే వస్తున్నాయి.ఎందుకంటే సుహాస్ కథల విషయంలో కాస్త గ్రత్తగా ఉండాలని.. అన్నీ ఒకే తరహా కథలు చేస్తుంటే సుహాస్ కెరీర్ డేంజర్ జోన్‌లోకి వెళ్లడం ఖాయం అంటున్నారు ఆయన్ను అభిమానించే వాళ్లు. లర్ ఫోటో సినిమాలో కలర్ గురించి టాపిక్ నడిస్తే.. ఇక్కడ కులం గురించి కథ నడుస్తుంది. మిగిలిందంతా అదే సినిమా చూస్తున్నట్లు అనిపిస్తుంది నేది కొందరి అభిప్రాయం. నెక్ట్స్ సినిమా నుంచి కచ్చితంగా కథల విషయంలో వైవిధ్యం ఉండాల్సిందే. అలా కాదని మళ్లీ కులం, కలర్ అంటూ పిక్స్ తీసుకొస్తే మాత్రం కచ్చితంగా భంగపాటు తప్పదు. ప్రస్తుతం ప్రసన్న వదనంతో పాటు మరో మూడు సినిమాల్లో హీరోగా నటిస్తున్నాడు సుహాస్. ందులో సగం సినిమాలు ఇదే ఏడాది విడుదల కానున్నాయి.



## లైఫ్ ఈజ్ నాట్ ఫాంటసీ అంటున్న బాలీవుడ్ భామ శ్రద్ధాకపూర్



బాలీవుడ్ భామ శ్రద్ధాకపూర్ 'సాహో'తో టాలీవుడ్ ప్రేక్షకులకూ సుపరిచితమే. 'ఆశికీ-2'తో యువత మతులు చెదరగొట్టిన శ్రద్ధ ఇండస్ట్రీలో అడుగుపెట్టి పదేండ్లు దాటిపోయింది. గ్లామర్‌తోపాటు నటనకు అవకాశం ఉన్న పాత్రలు ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తున్న శ్రద్ధ పంచుకున్న పర్సనల్ కబుర్లు ఇవి..

**ఖాళీ దొరికితే..**

తీరిక కుదరాలే గానీ.. మా కుక్కపిల్ల షైలోతో గడపడానికే ప్రాధాన్యం ఇస్తా. ఆ తర్వాతే మరేదైనా! బ్లాస్ట్ మ్యూజిక్ వింటూ రూమ్‌లో డ్యాన్స్ చేయడం నా కాలక్షేపాల్లో ఒకటి.

**అనుబంధాలు..**

అప్పుడప్పుడూ మనతో మనం ఉండటం కన్నా.. మనవారితో ఉండటంలోనే ఎక్కువ ఆనందం ఉందనిపిస్తుంటుంది. బాగా ఆలోచిస్తే అదే నిజం! సిరిసంపదల కన్నా అనుబంధాలే ప్రధానం.

**ఫ్యాషన్..**

గ్లామర్ ఫీల్డ్‌లో ఉన్నాను కాబట్టి ఫ్యాషన్ ట్రెండ్స్ పాటించక తప్పడం లేదు! కాలేజ్ డేస్‌లో నన్ను చూస్తే ఈ అమ్మాయికి అసలు ఫ్యాషన్‌కు స్పెల్లింగ్ కూడా రాదేమో అనుకునే వాళ్లేమో. నాకు నచ్చినట్టుగా ఉండేదాన్ని. కాలేజీ రోజుల్లో అమ్మమ్మ బంగారు గాజులు వేసుకునేదాన్ని. నా స్నేహితులు వింతగా చూసేవాళ్లు. అయినా, వాటితో నాకున్న అనుబంధం అలాంటిది. అందుకే ఎవరేమనుకున్నా%ూ% తీసేయాలనే ఆలోచన కూడా నాకు వచ్చేదికాదు.

**వాస్తవం తెలియకపోతే..**

జీవితం ఆడుతూపాడుతూ సాగిపోవాలని అందరూ కోరుకుంటారు. అలా ఉండాలనుకోవడం తప్పుకాదు! జీవితంలో ఫాంటసీలు ఉండాలి కానీ, ఫాంటసీలే జీవితం కావొద్దు. అన్ని పరిస్థితులూ ఒకేలా ఉండవు కదా! ఊహల్లోనే విహరిస్తుంటే.. వాస్తవం ఏంటో ఎప్పటికీ అర్థం కాదు.

**మూలం తెలుసుకుంటా..**

ఏవైనా సవాళ్లు ఎదురైనప్పుడు సమస్య మూలాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తాను. ఏ కోణంలో దాన్ని పరిష్కరించవచ్చో ఆలోచిస్తాను. నా శక్తియుక్తులన్నీ ఉపయోగించి దాన్ని అధిగమించే ప్రయత్నం చేస్తాను.

**నిర్ణయం నాదే..**

నేను సినిమాల్లోకి వస్తానంటే నాన్న (శక్తికపూర్) ఎంతో ప్రోత్సహించారు. ఒక యాక్టర్‌గా ఎలా ఉండాలో చెప్పారంతే! అంతేకానీ, సినిమా కథ వినడం, ఓకే చెప్పడం ఇలాంటివి ఎన్నడూ చేయలేదు. నేను సరైన నిర్ణయం తీసుకోగలనని ఆయన నమ్మకం. ఇప్పటి వరకు చేసిన సినిమాలన్నీ నేను ఎంపిక చేసుకున్నవే!

## పూనమ్ పాండేకు కేన్సర్ కాదు.. ఆ వ్యాధి ఉందట



పూనమ్ పాండే పరిచయం అక్కర్లేని పేరు. ఎప్పుడూ వివాదాస్పద వ్యాఖ్యలు, చర్యలతో వార్తల్లో వ్యక్తిగా నిలుస్తుంటుంది. గత మూడునాలుగు రోజులుగా నటి పూనమ్ పాండే వార్తల్లో నిలుస్తూ వస్తున్నది. సోషల్ మీడియాలో గర్భాశయ క్యాన్సర్‌తో మృతి చెందినట్లు నటి మృతి చెందినట్లుగా ఆమె మేనేజర్ పోస్టు పెట్టారు. మరుసటి రోజు తాను బ్రతికే ఉన్నానంటూ వీడియోను రిలీజ్ చేసింది. సర్వైకల్ క్యాన్సర్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తాను చనిపోయానంటూ తప్పుడు వార్తలను ప్రచారం చేశానని పేర్కొంది. అయితే, పూనమ్ పాండే 'పబ్లిసిటీ స్టంట్'పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అవగాహన కల్పించేందుకు చనిపోయారంటూ ఫేక్ వార్తలను ప్రచారం చేయడాన్ని 'ఆరోగ్యకరమైన మార్గం'గా పరిగణించలేమని పలువురు పేర్కొన్నారు. అయితే, ఫిబ్రవరి ఒకటిన బడ్జెట్‌లో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్‌పై కేంద్రమంత్రి కీలక ప్రకటన చేయడం గమనార్హం. గర్భాశయ క్యాన్సర్ మహిళల్లో వచ్చే ప్రధాన క్యాన్సర్లలో ఒకటి. ప్రతి సంవత్సరం మిలియన్ల మంది మరణాలకు ఈ క్యాన్సర్ కారణమవుతుంది.

**పూనమ్ పాండేకు ఇదేం కొత్త కాదు..**

అయితే, పూనమ్ పాండే హెడ్‌లైన్స్‌లో నిలిచేందుకు ఇలాంటి పద్ధతులను అవలంభించడం ఇదేం తొలిసారి కాదు. గతంలో 2011 ప్రపంచకప్ సమయంలో పూనమ్ పాండే వార్తల్లో నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌కు ఒక రోజు ముందు ఓ వీడియో రిలీజ్ చేసింది. అందులో ఫైనల్‌లో భారత జట్టు గెలిస్తే తాను బట్టలు విప్పేసి తిరుగుతానంటూ వార్తలకెక్కింది. ఆ తర్వాత సోషల్ మీడియాలో నటిపై నెటిజన్లు మండిపడ్డారు. అయితే, ఈ పరిస్థితిపై జాతీయ మీడియాతో డాక్టర్ సత్యకాంత్ త్రివేది మాట్లాడుతూ.. ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు పలువురు అనేక పద్ధతులను అవలంభిస్తున్నారన్నారు. సోషల్ మీడియాలో అసభ్యకర కంటెంట్ ప్రెజెంట్ చేస్తూ ఎక్కువ మంది ఫాలోవర్లను పెంచుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా పేర్కొన్నారు. పూనమ్ పాండే మాత్రం చావు లాంటి సెన్సిటివ్ టాపిక్‌ను ఎంచుకుతుందన్నారు. ప్రజల దృష్టిని ఆకర్షించే ఈ విధానాన్ని మనస్తత్వశాస్త్రంలో హిస్ట్రియానిక్ పర్సనాలిటీ డిజార్డర్ అంటారని తెలిపారు.

**హిస్ట్రియోనిక్ పర్సనాలిటీ డిజార్డర్ అంటే..?**

హిస్ట్రియోనిక్ పర్సనాలిటీ డిజార్డర్ (%ూణ%) అనేది మానసిక ఆరోగ్య రుగ్మత. అలాంటి వారిలో భావోద్వేగ అస్థిరత, సెల్ఫ్ ఇమేజ్ గురించి ఆందోళన, అత్యధిక కోరికలు కలిగి ఉంటాయరన్నారు. పర్సనాలిటీ డిజార్డర్ ఉన్న వ్యక్తులు ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు ప్రయత్నిస్తుంటారని.. తమ ప్రవర్తన, ఆలోచన విధానం సమస్యాత్మకంగా ఉండవచ్చని గుర్తించరు. హెచ్‌పీడీ సమస్య అరుదైన రుగ్మతలలో ఒకటి. దాదాపు ఒకశాతం మందికి మాత్రమే ఇలాంటి పరిస్థితి ఉంటుందని పరిశోధకులు అంచనా వేశారు. హిస్ట్రియోనిక్ పర్సనాలిటీ డిజార్డర్ ముఖ్య లక్షణం దృష్టిని ఆకర్షించడం.